# న్యాయం!

శ్రీ తురగా శేషగిరిరావు

అది పెద్ద పట్నమూ కాదు. పల్లెకాదు. మధ్యస్థంగా వుంది. రాఘవయ్య ఆవూరి 'యూనియన్ బోర్డు ఆఫీసు'లో గుమాస్తా 'గిరి' అతి కష్టంమీద సంపాదించాడు. వయస్సు పాతిక సంవత్సరాలుంటాయి. తన వుద్యోగంలో ఏవిధమైన లోటుపాట్లు లేకుండా అధికార్ల 'తలలో నాలుక'వలె మెలగుతూ కాలం గడుపుతున్నాడు, భార్యతోను, రెండు సంవత్సరాలు యీడుగల పిల్లవానితోను. వీరయ్య చౌదరి ఆవూరిలో మోతుబరి ఆసామి. వయస్సు సుమారు నలభై సంవత్సరాలలోపు. బాగా ఆస్థిగలవాడగుటవల్ల, పలుకుబడి గలవాడు, అధికార్ల ప్రాపకంగలవాడగుటవల్లను, ఆ వూరిలో అతనిమాటే చెల్లివస్తున్నది. ప్రతిగ్రామస్థుడికి అతని పేరంటే సింహస్వప్నము. 'అగ్నికి వాయువు తోడైనట్లు అప్రెసిడెంటు పదవి. ఇక వేరే చెప్పాలా? 'అల్పుని కధికారమిస్తే......' వూరిలోని పెద్ద పెద్ద ఆసాములందరు అతని సలహా తీసుకుంటారు. రంగయ్య నాయుడు, వీరయ్య చౌదరికి ప్రాణస్నేహితుడు. వీరయ్య తనకు సంబంధించిన ప్రతివిషయము రంగయ్య నాయుడు చెవినివేసుకొని, అతని సలహా తీసుకుంటాడు. ఆవూళ్ళో వీరయ్య చౌదరి కెంత పలుకుబడి వుందో, రంగయ్యనాయుడికి అంత పలుకుబడి వుంది. చౌదరివల్ల ఏదయినా పనికావాలంటే నాయుడ్ని ఆశ్రయిస్తారు. అంతే, ఆపని అయితీరుతుంది. ఇంతెందుకు వీరయ్య చౌదరికి, నాయుడు, కుడిభుజంవంటి వాడు.

చౌదరి, నాయుడు, ఒకరోజు సాయంత్రము షికారు బయలుదేరారు. తిరిగివచ్చేటప్పుడు, మంచినీళ్ళ బావిదగ్గర ఒక చక్కని యువతి చౌదరి డేగకళ్ల బడింది. అంతే! అక్కడే నిలబడిపోయి రెప్పవాల్చకుండా చూస్తూ అక్కడే నిలబడిపోయాడు. నాయుడు 'ఆవలిస్తే పేగులు లెక్కబెట్టే రకం' కనుక వెంటనే పసిగట్టాడు చౌదరి వాలకం. ఇద్దరు ఇంటికి వచ్చిన తర్వాత ముందు నాయుడే, యీ విషయం గురించి కదలించాడు. "ఏమిటి, చౌదరీ! . పరధ్యానంగావున్నావు" అన్నాడు. "అబ్బే! ఏమిలేదు" అని తప్పించుకోబోయాడు చౌదరి. "కాదులే, నాకు అంతా తెలుసు. నాదగ్గరదాపరికం ఎందుకు?" అన్నాడు నాయుడు. "ఏమిటి?" అని చౌదరి ప్రశ్నించాడు, ఏమీ ఎరగనట్లు. "మంచినీళ్ల బావిదగ్గర చూచినఆమె ఎవరని ఆలోచిస్తున్నట్లుంది. ఔనా?" అని పకపక నవ్వాడు నాయుడు. చౌదరి "ఏమిటి నాయుడూ! ఆమె ఎవరో నీకు తెలుసా" అన్నాడు. నాయుడు "నాకేమి తెలుసు! అయినా విచారిద్దాములే అని జవాబిచ్చాడు. "తప్పక కనుక్కోవాలి సుమా! అయినా మన వూరిదేనా? క్రొత్తదా?" "మనవూరిది కాకపోతే నీళ్ళబావి దగ్గర కెందుకు వస్తుంది?" అని, తను మహా తెలివిగా జవాబిచ్చినట్లు నాయుడు మందహాసము చేసాడు. "సరేలే! ఆరాతీయి" అంటూ లేచి చౌదరి లోపలికి వెళ్లిపోయాడు. నాయుడుకూడా లేచి ఇంటి త్రోవ పట్టాడు.


## చేతిపనుల వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 302 పేజీలుగల పెద్ద పుస్తకము. ధర రు 1-0-0. పోస్టుఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు, శయ్యాగృహ మర్మములు గలవు.

దాంపత్య మర్మములు

పడకటింటిముచ్చటలు, రతిసంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 9 పటములలో 102 పేజీలు గల పెద్దపుస్తకము. ధర రు. 0-8-0. పోస్టుఖర్చులు 0-5-0. కొక్కోకము, దాంపత్యమర్మములు ఒకేదఫా రెండుకొనిన పోస్టుఖర్చులతో రు. 1-12-0.

మహారాజ పుస్తకశాల

అరుణాచలమొదలి వీధి, 18 బీటు, మద్రాసు,

ఆరోజు రాత్రంతా ఆలోచనలతో గడిపాడు చౌదరి. మరునాడు ప్రొద్దున నాయుడు రాగానే "ఏమోయి! ఏమిటి విశేషాలు" అని హెచ్చరించాడు. "అబ్బే! యింతకూ ఏమిలేదు. మన రాఘువాయిగాడి పెండ్లామట" అన్నాడు నాయుడు, పెద్ద ఖూనీకేసు అవలీలగా ఛేదించిన C. I. D. లాగు మొగంపెట్టి. "ఎవరూ! గుమాస్తా రాఘవయ్య భార్యా?" అన్నాడు చౌదరి, ఆశ్చర్యముతో గ్రుడ్లు పెద్దవిచేస్తూ. "ఔను" అని తలవూపాడు నాయుడు. చౌదరి నిర్లక్ష్యముగా 'యింతేగదా' అన్నట్లు తల పంకించాడు.

* * *

ఆరోజు సాయంత్రము, చౌదరి, నాయుడుకలిసి ఏమిటేమిటో పిచ్చిప్రయత్నాలు చేసి, చీకటిపడ్డ తర్వాత యిల్లు చేరారు. మరునాడు చౌదరి ఒక్కడే రాఘవయ్య యింటికిపోయి ప్రయత్నము చేద్దామనుకొన్నాడు. మొండి ధైర్యముతో వెళ్లి 'రాఘవయ్యగారున్నారా?' అని పిలుస్తూ లోపలికి వెళ్లాడు. "ఇంట్లో లేరు. యిప్పుడే ఎక్కడికో వెళ్ళారు కూర్చోండి' అని అతని భార్య జవాబిచ్చింది. "ఎంతసేపటికి వస్తారు. వారితో తొందరపనివుంది" అంటూ కుర్చీలో కూలబడ్డాడు, చౌదరి పరధ్యానంగా. ఆమె, 'ఎవరో అనుకొని చూచేటప్పటికి చౌదరి ప్రత్యక్షమైనాడు. త్రాచుపామునుచూచినట్లు వణికిపోయి "ఏమో తెలియదు" అని జవాబిచ్చి లోపలికి వెళ్లిపోయింది. చౌదరికి గళ్ళు తెలియలేదు. అకస్మాత్తుగా లేచి, ఇతర ఆలోచనలు లేకుండా లోనికి వెళ్ళిపోయాడు, 'యీ పేద గుమాస్తాగాడేమి చేస్తాడ'నే ధైర్యంతో. ఇతనిని చూచి, ఆమె కెవ్వున కేకవేసి కొయ్య అయిపోయింది.....................


రాఘవయ్య వచ్చేటప్పటికి చౌదరి యింట్లోనంచి ఆదుర్దాతో బయటికివచ్చి, అతన్ని పలుకరించకుండా వెళ్ళిపోతున్నాడు. లోపనికివెళ్ళి చూచేటప్పటికి సంగతంతా అతనికి బోధపడింది. చౌదరి విషయం, యితనితో భార్య క్లుప్తంగా చెప్పింది. గాని యింత సాహసిస్తాడని రాఘవయ్య అనుకోలేదు... వెంటనే ఆవేశంతో, బయటికి పరుగెత్తుకొనివెళ్లి చౌదరి జుట్టుపట్టుకొని, చెప్పుతో బాదాడు. చవుద్య పెనుగులాడాడు గాని, బలశాలి అయిన రాఘవయరి పట్టులోనుంచి విడిపించుకో లేకపోయాడు. తలపగిలి చవుదరి ఒళ్లంతా రక్తమయమైంది. పదిమందీ చేరి, పోట్లాట మాన్పి, చవుదరిని యింటికి పంపివేశారు.


* * *

రాఘవయ్య వుద్యోగం వూడింది. చవుదరి అతని మీద కేసుపెట్టి, కోర్టువారిచేత అయిదు సంవత్సరాలు కఠిన శిక్ష విధించేటట్లు చేశాడు. రాఘవయ్య భార్యా, పసిబాలుడు దిక్కులేక అల్లాడుతున్నారు......

*SALE!* *SALE!* *SALE!*

**Reduced Sale Price Rs. 3-12-0**





జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44

పూర్వపు ధర రు 8. ఇప్పటి ధర రు 3-12-0. స్విజర్‌లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్క నిమిషమైనను తేడాలేక కాలం సరిగా చూపును. ఇండియా అంతటను అనేకవేలు యీమాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింత తక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44, రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్‌వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**WESTERN SWISS WATCH CO.,**

**Direct Importers. Post Box No. 68, Madras**